విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 14, జనవరి 2024 4 పేజీలు

అధునాతన కాంపాక్ట్ ఎస్యూవను ప్రత్యేక ధరతో పరిచయం చేసిన కియా

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు : భారతదేశపు అగ్రగామి ప్రీమియం కార్మేకర్ కియా, దాని అత్యంత ప్రీమియం కాంపాక్ట్ ఎస్యూ న్యూ సోనెట్ను దేశవ్యాప్తంగా 7.99 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమయ్యే ప్రత్యేక ప్రారంభ ధరతో పరిచయం చేసింది. డిసెంబర్ 2023లో ఆవిష్కరించబడింది, రెండవ అత్యధికంగా అమ్ముడైన ఆవిష్కరణ యొక్క ఈ తాజా పునరావృతం 25 భద్రతా లక్షణాలను కలిగి ఉంది, ఇందులో 10 స్వయంప్రతిపత్త ఫీచర్లతో అత్యుత్తమ అదాస్ బలమైన 15 హై-సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. ఈ వాహనం 70కి పైగా కనెక్ట్ చేయబడిన కార్ ఫీచర్లను కలిగి ఉంది. ఈ సందర్భంగా కియా ఇండియా చీఫ్ సేల్స్ అండ్ బిజినెస్ స్ట్రాటజీ ఆఫీసర్ మిస్టర్. మ్యూంగ్ "సిక్ సోహ్నా మాట్లాడుతూ, 'మేము మరోసారి కాంపాక్ట్ ఎస్యూ సెగ్మెంట్ను కొత్త సోనెట్ను పరిచయం చేయడం ద్వారా ప్రీమియమ్ చేస్తున్నాము. పాత సోనెట్ అంతరాయం కలిగించింది. సెగ్మెంట్ దాని అసాధారణమైన డిజైన్, సాంకేతిక నైపుణ్యంతో కొత్త సోనెట్ తో, మేము ఆ విజయవం తమైన

2

అమృత ధార వాటర్ ప్లాంట్స్ ప్రారంభించిన విపిఆర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండలం మండలం నేరేడుపల్లిలోవిపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమృత ధార వాటర్ ప్లాంటును రాజ్యసభ సభ్యులువేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి నియోజకవర్గ పార్టీ ఇంచార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ముందుగా గ్రామానికి చేరుకున్న ప్రభాకర్ రెడ్డికి పార్టీ నాయకులు, గ్రామస్తులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉదయగిరి ప్రాంతం అంటే ఎంతో అభిమానం అని అన్నారు. ఈ మెట్టు ప్రాంతంలో దాదాపు 30 వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాలేదని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి గెలిపించుకోవాలని అన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి అవసరం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటికే 3000 పెన్షన్ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాను కూడా నెల్లూరు ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్నానని ప్రజలందరూ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మెన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, కొడవలూరు ధనంజయ రెడ్డి, చేజర్ల సుబ్బారెడ్డి, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి చమరగీతం పాడుదాం...మాజీ మంత్రి పొంగూరు నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వైసీపీకి చమరగీతం పాడేస్తామని టీడీపీకి ఓట్లేసి ఖచ్చితంగా గెలుపించుకొని తీరుతామనినగర ప్రజలు మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్చార్జి పొంగూరు నారాయణకి కొండంత భరోసాని ఇస్తున్నారు. నెల్లూరు డెవలప్ అయింది. మీ హయాంలోనే అనిచెబుతుండడంతో ఆయన చాలా సంతోషం వ్యక్తం చేశారు. బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలోభాగంగా 50, 4 డివిజన్లుబుజ్జమ్మ రేవు,పొర్లు కట్ట, ధీనదయాల్ నగర్ తదితరప్రాంతాల్లో నారాయణ పర్యటించారు. డివిజన్లలోని ఇంటింటికెళ్లి టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి వివరిస్తూఈఐదేళ్లలో వైసీపీచేసినఅరాచకాలుదౌర్జన్యాలుఅభివృద్ధి శూన్యం విషయాలను ప్రజలకి తెలియజేశారు. డివిజన్లో పర్యటి స్తుండగా నిరుపేద చిరు వ్యాపారికోరిక మేరకుతోపుడు బండిని అందచేశారు. అదే విధంగా సంక్రాంతిపండుగనుపురస్కరించు కొనిడివిజన్లోని 200 మందికి పైగా నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం పొంగూరు నారాయణ మీడియాతో మాట్లా డారు. ముందుగా నెల్లూరు ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏ డివిజన్ కెళ్లినాప్రజల స్పందన అనూహ్యంగా ఉందన్నారు. ఈ డివిజన్లలో చిన్న చిన్న పనులు చేసుకుని నిరుపేదలు జీవిస్తున్నారని తెలిపారు. డెవలప్ మెంట్ అంటేనే టీడీపీలోనే జరిగిందన్న విషయాన్ని వారే నాకు గుర్తు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సారి వచ్చేది మీ ప్రభుత్వ మేనని చెబుతుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. 2024లో వైసీపీ ప్రభుత్వానికి శాశ్వతంగా చమరగీతం పాడేస్తామనిమిమ్మల్ని ఖచ్చితంగా గెలిపించుకొని తీరుతామని అనడం సంతోషంగా ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో కరెంటు బిల్లు ఒక్క సారి కూడా పెంచలేదని... వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సార్లు చార్జీలు పెంచి నిరుపేదల మీద భారాన్ని మోపిందని ఆరోపించారు. కరెంటు చార్జీలు పెంచడంతో పాటుపెన్షన్లు కట్ చేయడం, సంక్షేమ పథకాలు రద్దు చేస్తున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో ఏదో ఆశించాం... ఇంకా ఎక్కువ ఆశించాంకానీఉన్నదే ఊడిపోయిందఇకఈ ప్రభుత్వాన్నిగద్దె దించడమే మా లక్ష్యమని ప్రజలు ఎంతో ఆవేదనతో చెబుతుండడం బాధాకరమన్నారు. ప్రభుత్వాలు అంటేనే... ప్రజల అభివృద్ధిని, సంక్షేమాన్ని చూడాలన్నారు. కానీ... ఈ ప్రభుత్వం వచ్చాక... రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని తెలిపారు. దీని కారణంగా... యువతకు ఉద్యోగాలు రావని...ప్రజల ఆర్థిక పరిస్థితి పెరగ దన్నారు. 2014 నుంచి 2019 వరకు నెల్లూరు నగరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. దీంతో... ప్రజల ఆస్తి రెండు, మూడు రెట్లు పెరిగిందన్నారు. 2019 నుంచి 2024 వరకు అసలు అభివృద్ధి అన్న మాటే లేదన్నారు. 2024లో ఖచ్చితంగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని...పెండింగ్లో ఉన్న పనులన్నింటిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సంగం బ్యారేజీ నుంచి రూ. 550 కోట్లతో వాటర్ లైన్ వేయించామన్నారు. కానీ ఎలక్షన్ కోడ్ రావడంతో... చివరిలో ఆ ప్రాజెక్టు ఆగిపోయిందన్నారు. వైసీపీ ప్రభుత్వం దానిని విస్మరిం

2

వింజమూరులో అమృత ధార వాటర్ ప్లాంట్స్ ప్రారంభించిన విపిఆర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండలం మండలం నేరేడుపల్లిలోవిపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమృత ధార వాటర్ ప్లాంటును రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి నియోజకవర్గ పార్టీ ఇంచార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ముందుగా గ్రామానికి చేరుకున్న ప్రభాకర్ రెడ్డికి పార్టీ నాయకులు, గ్రామస్తులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉదయగిరి ప్రాంతం అంటే ఎంతో అభిమానం అని అన్నారు. ఈ మెట్టు ప్రాంతంలో దాదాపు 30 వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాలేదని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి గెలిపించుకోవాలని అన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి అవసరం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటికే 3000 పెన్షన్ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాను కూడా నెల్లూరు ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్నానని ప్రజలందరూ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మెన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, కొడవలూరు ధనంజయ రెడ్డి, చేజర్ల సుబ్బారెడ్డి, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే మేకపాటి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆత్మకూరు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు ఒక్క రోజు ముందుగానే పండుగ సంబరాలను ప్రారంభించారు. అందరి ఆత్మయ నాయకుడు, నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదిన వేడుకలను పండుగ సంబరాలతో సమానంగా అంబరాన్ని అంటించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలల్లో జన్మదినోత్సవం సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకులు పలు సేవా కార్యక్రమాల నిర్వహణతో పాటు భారీ కేక్ కట్ లు అందరికి పంచిపెట్టి తమ ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. చేజర్ల మండలం మాముడూరు గ్రామంలో, మండల కేంద్రమైన సంగంలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాల్లో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలువురు ప్రజాప్రతినిధులు రక్తదానం చేసి తమ ప్రియతమ నాయకుడిపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అభయాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యువజన విభాగం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే మేకపాటికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ నినాదాలు చేస్తూ వచ్చారు. మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు దర్గాలలో ఎమ్మెల్యే మేకపాటి పేరిట ప్రార్థనలు నిర్వహించారు. ఆత్మకూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద భారీ కేక్ ను నియోజకవర్గంలోని అన్ని మంథలాల నుంచి వచ్చిన నాయకులు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఎస్టీ కాలనీవాసులకు చీరలు పంపిణీ చేసి అనంతరం అన్నదానం నిర్వహించారు. స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మండల కేంద్రమైన సంగంలో ప్రజాప్రతినిధులు, నాయకుల ఆధ్వర్యంలో స్థానిక వెలుగు కార్యాలయంలో ఎమ్మెల్యే మేకపాటి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అందరితో కలసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం స్థానిక బీయస్ఆర్ సెంటర్లో ఎమ్మెల్యే మేకపాటి జన్మదినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. చేజర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేకపాటి జన్మదిన వేడుకలను నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమాలకు మారుపేరుగా నిలుస్తున్న ఎమ్మెల్యే మేకపాటికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ నినాదాలు చేశారు. మండల కేంద్రమైన మర్రిపాడు లోని జెసీయస్ కార్యాలయంలో

2

ఎమ్మెల్యే మేకపాటి జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే మేకపాటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. 100 అడుగుల ఎత్తులో ఎయిర్ బెలూన్ ఎగురవేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజారిటితో గెలిపించు కుంటామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో జన్మదిన వేడుకలను నిర్వహించారు.

అనంతసగరం మండల కేంద్రంలో ఎమ్మెల్యే మేకపాటి జన్మదినం సందర్భంగా మండల నాయకుల ఆధ్వర్యంలో కేక్ లు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటిల్లో పాల్గొన్న క్రీడాకారులు, మండల నాయకులతో కలసి ఆనందాన్ని పంచుకున్నారు.

ఏఎస్ పేట మంథలంలోని పలు సచివాలయాల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.

ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదినం సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో, నెల్లూరులోని మేకపాటి కార్యాలయం వద్ద నాయకులు 100 అడుగుల ఎత్తులో ఎయిర్ బెలూన్ ఏర్పాటు చేసి ఆకాశమంత అభిమానాన్ని చాటుకున్నారు.

అధునాతన కాంపాక్ట్ ఎస్యూను ప్రత్యేక ధరతో పరిచయం చేసిన కియా

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపాదనను చాలా ఎక్కువగా తీసుకుం టున్నాము. మేము తక్కువ నిర్వహణ అత్యాధునిక అదాస్ సాంకేతికతతో అగ్రశ్రేణి భద్రతా ప్రతిపాదన వెనుక డబ్బు కోసం గణనీయమైన విలువ ప్రతిపాదనను జోడిస్తున్నాము. అదనంగా, ఇది దాని సెగ్మెంట్ లో అత్యంత కనెక్ట్ చేయబడిన కారుగా గర్వంగా నిలుస్తుంది, ఆనందించే హింగ్లీష్ కమాండ్లు సరౌండ్ వ్యూ మానిటర్ వంటి ఫ్యూచరిస్టిక్ ఫీచర్లను కలిగి ఉంది, ఇవన్నీ తక్కువ ఎక్కువ ప్రయాణాలకు ఉత్తమమైన కాంపాక్ట్ ఎస్యూ డ్రైవింగ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించ బడ్డాయన్నారు.

వైసీపీకి చమరగీతం పాడుదాం...మాజీ మంత్రి పొంగూరు నారాయణ

(మొదటి పేజీ తరువాయి)

చిందన్నారు. అందువల్లే సుమారు పది డివిజన్లో బురద నీళ్లు వస్తున్నాయన్నారు. అధికారంలోకి రాగానే.ఫస్ట్ ఈ ప్రాజెక్టే నే పూర్తి చేసి ప్రజలందరికి స్వచ్ఛమైన నీరు అందిస్తామని నారాయణ హామీ ఇచ్చారు.

వైసీపీ ఇంటికి పంపడమే మన లక్ష్యం...

రాబోయే ఎన్నికల్లోవైసీపీ ప్రభుత్వాన్ని శాశ్వతంగా ఇంటికి పంపడమే మన లక్ష్యమని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ తెలిపారు. ఇందు కోసం ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేయాలని ఆయన టీడీపీ ముఖ్య నేతలకు సూచించారు. నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజిలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి నారాయణతో పాటుటీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌లు 28 డివిజన్లకు సంబంధించి టీడీపీ నాయకులు, ప్రెసిడెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ, 2024 ఎన్నికల్లో ఎలా పని చేయాలి... ఇలా పలు కీలక అంశాలతో టీడీపీ శ్రేణులకు నారాయణ దిశానిర్దేశం చేశారు. మన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు... వైసీపీ వైఫల్యాలు, అరాచకాలను తెలియజేయాలని సూచించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఇక మనకి ఉండేదిచాలాతక్కువ రోజులేననిఈ రానున్నరోజులుఎంతో కీలకమన్నారు. వైసీపీ అరాచకాలను, వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ప్రస్తుతం టీడీపీ, జనసేన పార్టీలకు ప్రజల్లో మంచి ఆదరణ ఉందన్నారు. అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూవైసిపి ప్రభుత్వం పై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు. డివిజన్‌లో ఏ ఇంటికెళ్లినాఈ సారి టీడీపీకే ఓటు వేస్తామని నారాయణంగేగెలిపించు కుంటామని చెబుతుండడంచాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధమాజీ జడ్పీటీసీ ముప్పాళ్ల విజేతరెడ్డి,నారాయణ విద్యాసంస్థల జియం విజయభాస్కర్ రెడ్డిటిడిపి ముఖ్యనేతలునాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ

విశాలాంధ్ర:- మనుబోలు : మనుబోలు మండలం జట్ల కొండూరు పంచాయతీ గోవిందరాజపురం గ్రామంలో అయోధ్య రాముని అక్షింతలను గుంజి రమేష్ శనివారం గడపగడపకు పంపిణీ చేశారు .మండల వ్యాప్తంగా కొద్ది రోజులుగా ఈ అక్షింతల పంపిణీ కార్యక్రమం జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే, ఈ క్రమంలో గోవిందరాజుపురంలో కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పూజారి రాము ,మాడా బ్రహ్మయ్య రామకృష్ణ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : "వికసిత భారత సంకల్పం యాత్ర" కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులందరికీ పథకాలు వర్తింపజేయాలని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు అధికారులకు సూచించారు. స్థానిక 35 వ డివిజన్ పొదలకూరు రోడ్డులోనూ, మధ్యాహ్నం 16 వ వార్డు స్థానిక చిల్డ్రెన్నారు వద్దఆంజనేయస్వామి ఆలయం మందిరం వద్ద కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ప్రచార వాహనం,శిబిరాలద్వారా అవగాహనా క్యాంపులనుశనివారంనిర్వహించారు. క్యాంపులలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం, అవగాహన, అర్హులైన వారికి రిజిస్ట్రేషన్, ఆధార్ అప్డేట్, పి.ఎమ్ స్వనిధి పథకం, ముద్ర లోన్, బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలు తదితర అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. కేంద్ర సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు తమ వ్యక్తిగతఅనుభవాలను క్యాంపుల ద్వారాపంచుకున్నారని వెల్లడించారు. స్వాగత కమిటీ, ఉత్సవ కమిటీ, కల్చరల్ కమిటీలను ఏర్పాటు చేసి ఆయా బృందాల ఆధ్వర్యంలో ఈనెల 25 వ తేదీ వరకు నగర పాలక సంస్థ పరిధిలో 8 ప్రాంతాల్లో శిబిరాలను ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై పరిపూర్ణమైన అవగాహన కల్పించి, అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంకల్ప యాత్ర కన్వీనర్లు రాధాకృష్ణ గౌడ్, రవి శంకర్, అశోక్, రాజేశ్వరి, స్థానిక వైఎస్సార్ సిపి నాయకులు యాకసిరి శరత్ చంద్ర, సెక్రటరీ హేమావతి, ఇంజనీరింగ్ ఏ.ఈ చాణక్య, వివిధ బ్యాంకుల ప్రతినిధులు,ఇతర ప్రజాప్రినిధులు నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

కోడి పందేల రాయుళ్ళు అరెస్ట్

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం అన్నగారిపాలెం ఫారెస్ట్ ఏరియాలో కోడి పందాలు ఆడుతున్న 6 మందిని కావలి రూరల్ సిఐ కే.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం పట్టుకున్నారు. కోడి పందేలు ఆడుతున్నారన్న సమాచారంతో సిఐ శ్రీనివాసరావు వారి సిబ్బందితో దాడి చేసి వారి 7 కోళ్లు, రూ.13,500 నగదును స్వాధీనం చేసుకున్నారు.

వేణుగోపాల స్వామి వారి ఉత్సవాలు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రంలో ఉలవ పాడు లో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా గోదాదేవి కల్యాణోత్సవంతో ప్రారంభం ప్రారంభం కానున్న స్వామి వారి ఉత్సవాలు కనుమ పర్వదినాన ఊరి నడి మధ్యలో గల స్వామివారి కోనేరులో రంగ రంగ వైభవంగా కనులు మిరుమిట్లు కొలుపు విద్యుత్ దీపాలంకరణతో మేళతాళముల మధ్య స్వామి వారి తెప్పోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహణ అధికారి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలలో మొదట గోదాదేవి కల్యా ణోత్సవం సంక్రాంతి రోజున రుక్మిణి సత్యభామ సమేత వేణు గోపాల స్వామికి ప్రత్యేక పూజలు కనుమ రోజున పుష్పాలం కృతుడైన హంస వాహన దారి స్వామి వారి తెప్పోత్సవం నిర్వ హించనున్నట్లు దానికి గల అన్ని ఏర్పాట్లను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవలసిన చర్యలపై ముందుగానే సన్నాహాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు కావున ఈ కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు

ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు
-టిడిపి నాయకులు కోటపాటి జనార్ధన్ రావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : తెలుగు ప్రజలు అందరూ అత్యంత ఆనందంగా జరుపుకునే అతి ముఖ్యమైన పెద్ద పండుగ సంక్రాంతి అని, ఆ పండుగ ను కందుకూరు నియోజకవర్గ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అనందొత్సాహాలతో జరుపుకోవాలని టిడిపి నాయకులు కోటపాటి జనార్ధన్ రావు ఆకాంక్షించారు ఈ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకురావాలనీ, ప్రతి ఇంట్లో భోగభాగ్యాలు, సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నిండాలనీ, ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఎక్కడ ఉన్నా సంక్రాంతిని ఘనంగా, సంతోషంగా జరుపుకోవాలనీ, పిల్లల కేరింతలతో, పిండి వంటల ఘుమఘుమలతో, గంగిరెద్దుల విన్యాసాలతో, ఆటపాటలతో పండుగ వేళ సంతోషంగా గడపాలని కోరుకుంటూ, కందుకూరు నియోజక వర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర - కావలి : ముప్వల వెంకట నారాయణ మెమోరియల్ ముగ్గుల పోటీలు శనివారం ఉత్సాహంగా జరిగాయి. ముప్వల వెంకట నారాయణ తనయుడు రవీంద్ర, కోడలు హిమబిందు దివంగత నారాయణ గుర్తింపుగా కావలిలోని రైల్వే రోడ్డు కారోనేషన్ రీడింగ్ రూమ్ ఆవరణలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పట్టణ పరిధిలోని వివిధ ప్రాంతాల మహిళలు వందలాదిగా పాల్గొని రంగు రంగుల రంగవల్లులు తీర్చి దిద్దారు. చూడముచ్చటగా రూపుదిద్దిన రంగవల్లులు ప్రాంగణమంతా వివిధ రూపాల్లో వేసిన ముగ్గులతో నిండగా, ఆ ప్రాంతమంతా ముందస్తుగా సంక్రాంతి పండుగ వాతావరణం నెలకొన్నది. ముగ్గులలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.3 వేలు, తృతీయ రూ.2 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికి చీరలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్ నాయుడు, ముప్వల రవీంద్ర, ముప్వల హిమబిందు, సమ్మను వెంకటసుబ్బయ్య, సిద్దు, పొట్లూరి శ్రీనివాసులు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, దేవరకొండ శీను, సాధు శ్రీధర్, వెంగళ శెట్టి కళ్యాణి, పాలడుగు వెంకటేశ్వర్లు, పసుపులేటి బాబు రావు, తోకల వెంకటేశ్వర్లు, కొప్పోలు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : షారోన్ హెూలీ చర్చ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర సందర్భంగా ముద్రించిన క్యాలెండర్ ను కందుకూరు కోటారెడ్డి భవనంలో అడ్వకేట్ ఆఫీస్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా న్యాయవాది, జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ ప్రభువైన యేసుక్రీస్తు బోధనలతో కూడిన కాల సూచిక ఇది. వాక్యం వెలుగులో ముద్రించిన క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం ఆనందకరమని అన్నారు. ఈకార్యక్రమంలో బ్రదర్ జోసఫ్, పాస్టర్ మల్లెల సుధాకర్, బిరుదులు సంధ్యారాణి, ఫ్రెండ్స్ అండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రొప్రయిటర్ మాఛాభక్తునీ అనీల్ కుమార్ ఎండ్లూరి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన కావ్య క్రిష్టారెడ్డి

విశాలాంధ్ర - కావలి : తెలుగు ప్రజలు అందరూ అత్యంత ఆనందంగా జరుపుకునే అతి ముఖ్యమైన పెద్ద పండుగ సంక్రాంతి అని, ఆ పండుగను కావలి నియోజకవర్గ ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సహాలతో జరుపుకోవాలని కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య క్రిష్టారెడ్డి ఆకాంక్షించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకురావాలనీ, ప్రతి ఇంట్లో భోగభాగ్యాలు, సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నిండాలనీ, ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఎక్కడ ఉన్నా సంక్రాంతిని ఘనంగా, సంతోషంగా జరుపుకోవాలనీ, పిల్లల కేరింతలతో, పిండి వంటల ఘుమఘుమలతో, గంగిరెద్దుల విన్యాసాలతో, ఆటపాటలతో పండుగ వేళ సంతోషంగా గడపాలని కోరుకుంటూ, కావలి నియోజక వర్గ ప్రజలకు, టీడీపీ, జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఆయన సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

సంక్రాతి శుభాకాక్షలు తెలియ జేసిన ఇంటూరి నాగేస్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : తెలుగు లోగిళ్ళలో అతి ముఖ్యమైన పెద్ద పండుగ సంక్రాంతి. ఈ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకురావాలి. ప్రతి ఇంట్లో భోగభాగ్యాలు, సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నిండాలి. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఎక్కడ ఉన్నా సంక్రాంతిని సంతోషంగా జరుపుకోవాలి. పిల్లల కేరింతలు, పిండి వంటల ఘుమఘుమలు, గంగిరెద్దుల విన్యాసాలు, ఆటపాటలతో పండుగ వేళ సంతోషంగా గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

కాలేజీ సిబ్బందికి నూతన వస్త్రాల పంపిణీ-కరస్పాండెంట్ కంచర్ల రామయ్య

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం యాజమాన్యం, సిబ్బంది తారతమ్య బేధాలు మరచి కోలహాలంగా పండుగ వాతావరణం ఆస్వాదించారు. యాజమాన్యం ముందస్తు ప్రణాళికతో తెప్పించిన నూతన వస్త్రాలను కరస్పాండెంట్ కంచర్ల రామయ్య కుటుంబం చేతుల మీదుగా అందచేశారు. సిబ్బందిని కుటుంబ సభ్యులుగా భావించి ప్రతి ఏటా బట్టలను పంపిణీ చేయడం ఆనవాయితీగా తుచ తప్పకుండా పాటిస్తున్నారు రామయ్య. అనంతరం సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ రవి కుమార్ ప్రసంగిస్తూ, నూతన వస్త్రాల పంపిణీతో పాటు, ఆరోగ్య అవసరాల దృష్ట్యా సిబ్బందికి ఉచిత హెల్త్ ఇన్సూరెన్స్ ను అమాలు చెయ్యడం ఎన్నో సంవత్సరాలుగా దానిని ఉచితంగా పునరుద్ధన చేయడం, సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని యాజమాన్యం భరించడం, ఇలా సంక్షేమ కార్యక్రమాలను సిబ్బంది కోసం చేయటం రామయ్య ఉన్నత వ్యక్తిత్వానికి నిదర్శనం అని కొనియాడారు. సంక్షేమ కార్యక్రమాలతో పాటు వ్యక్తిగత అవసరాల దృష్ట్యా కుటుంబ సభ్యునిగా తొడుగా ఉంటే రామయ్య దగ్గర పని చేయటం ఒక వరం లా భావించడం ఆయన మంచి మనసుకి తార్కాణం. ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ రవి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ వరపర్ల హరిబాబు, జి.ప్రసాద్,ఏ.ఓ డి.కొండల రావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన వి.పి.ఆర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగ అల్లూరు మండలం వెస్ట్ గోగులపల్లి గ్రామానికి చెందిన దాసరి సాయికుమార్ వైద్య ఖర్చుల నిమిత్తం బాలుడి తండ్రి దాసరి గోపాల్ కు 80 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు. వివరాల మేరకు.. వెస్ట్ గోగులపల్లి గ్రామానికి చెందిన దాసరి సాయికుమార్ అనే బాధ పడుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీ సీఎం దృష్టికి తీసుకువెళ్లగా80బాలుడు ఊపిరి తిత్తుల వ్యాధితో వేల సీఎంఆర్ఎఫ్ చెక్కునువిడుదల చేశారు.ఈ చెక్కును వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తన సోదరులు వేమిరెడ్డి కోటారెడ్డి ఆధ్వర్యంలో తన నివాసంలో సదరు బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. వారు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో బాలుడి తండ్రి గోపాల్, పుచ్చులపల్లి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు
కందుకూరు మాజీ శాసన సభ్యులు పోతుల రామారావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : తెలుగు ప్రజలు అందరూ అత్యంత ఆనందంగా జరుపుకునే అతి ముఖ్యమైన పెద్ద పండుగ సంక్రాంతి అని, ఆ పండుగ ను కందుకూరు నియోజకవర్గ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అనందొత్సాహాలతో జరుపుకోవాలని కందుకూరు మాజీ శాసన సభ్యులు పోతుల రామారావు ఆకాంక్షించారు, ఈ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకురావాలనీ, ప్రతి ఇంట్లో భోగభాగ్యాలు, సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నిండాలనీ, ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఎక్కడ ఉన్నా సంక్రాంతిని ఘనంగా, సంతోషంగా జరుపుకోవాలనీ, పిల్లల కేరింతలతో, పిండి వంటల ఘుమఘుమలతో, గంగిరెద్దుల విన్యాసాలతో, ఆటపాటలతో పండుగ వేళ సంతోషంగా గడపాలని కోరుకుంటూ, కందుకూరు నియోజక వర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కందుకూరు మాజీ శాసన సభ్యులు పోతుల రామారావు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

పెట్రోల్ పోసుకొని యువతి ఆత్మహత్యా యత్నం..

విశాలాంధ్ర-మదనపల్లి : పెద్దతిప్పసముద్రం కు చెందిన ఓ మైనర్ విద్యార్థిని మనస్థాపంతో ఒంటికి పెట్రోల్ పోసుకుని నిప్పు పట్టించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పెద్ద తిప్ప సముద్రంలో తీవ్ర కలగలం రేపిన ఘటనకు సంబంధించి బాధితురాలు కుటుంబ సభ్యులు పిటిఎం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పిటిఎం కు చెందిన చాంద్ బాష కుమార్తె (18) బి .కొత్తకోటలో డీగ్రీ మొదటి సంవత్సరం చదువుతోందని తెలిపారు .ఇటీవల జరిగిన పరీక్షలు సరిగా వ్రాయలేదని ఇంట్లో కుమిలి పోయేదన్నారు .శనివారం ఉదయం ద్విచక్ర వాహనం కొరకు తెచ్చిన పెట్రోల్ పోసుకొని నిప్పంటించు కొందన్నారు . కుటుంబీకులు గమనించి 108 వాహనానికి సమాచారం అందించి బి. కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు .పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నెల్లూరులో జనసేన ముగ్గులపోటీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జనసేన పార్టీ సిటీ నిర్దేశకులు వేములపాటి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో నెల్లూరు సిటీలో విఆర్సి గ్రౌండ్ నందు మన ఊరు మన ఆట అనే కార్యక్రమంలో భాగంగా ఈ రోజువీర మహిళలు ముగ్గుల పోటీ నిర్వహించి,ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేయడమే గాక పోటీలో పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్బహుమతులుఅందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంప్రదాయాలను, సంస్కృతులను కాపాడడం అనేది జనసేన పార్టీ ముఖ్యమైన ఏడు సిద్ధాంతాల్లో ఒకటి. సంక్రాంతి పండుగంటేనే శతకోటి వేడుకలు వాటిని స్ఫురింప చేస్తూ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మన ఊరు మన ఆటఅనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారునెల్లూరుసిటీ నిర్దేశికులు వేములపాట అజయ్ సూచనలతో ఈ రోజు ముగ్గుల పోటీ నిర్వహించిన వీర మహిళలకుశుభాభినందనలు. పనికి మాలిన పీడలను పనికిరాని పార్టీలను, నాయకులను భోగిలో తోసికొత్త శోభతో సంక్రాంతి వేడుకలు జరుపుకుంటూ కొత్త నాయకులను ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించవలసిందిగా కోరుకుంటున్నాను.స్వచ్ఛందంగా ముగ్గుల పోటీకు కలిసి వచ్చిన మహిళలకు అలాగే చాలా చక్కగా దీన్ని నిర్వహించిన వీర మహిళలకు పేరుపేరునా నమస్కారాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ప్రథమ బహుమతి మిక్సీ, ద్వితీయ బహుమతి గ్యాస్ స్టవ్, తృతీయ బహుమతులు కుక్కర్ ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్ వారి సతీమణి గునుకుల విజయలక్ష్మి,జనసేన వీర మహిళలునగరంహైమావతి,కృష్ణవేణి, హసీనా,ప్రవల్లిక,సుజా,సుభాషిని జనసేన సీనియర్ నాయకులు ఏటూరు రవికుమార్,కృష్ణారెడ్డి, హరి రెడ్డి,ఈగి సురేష్, కాకు మురళి రెడ్డి, తదితరులు పాల్గొని పాల్గొన్నారు.

యుటీఎఫ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలు మున్నా టీం

విశాలాంధ్ర-పీలేరు: యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల ఆరో తేదీ నుంచి నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ 20 టీములు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్ మున్నా టీమ్ మరియు కొత్తపేట టీం మధ్య ఫైనల్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో మున్నా టీం ప్రథమ బహుమతిని రు.15,116 అలాగే రన్నర్స్ కొత్తపేట టీం రు. 7,116ల ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందడం జరిగింది ఈ టోర్నమెంట్ను యుటిఎఫ్ నాయకులు మరియు టీచర్ సుధాకర్ దంపతులు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ యువతను ప్రోత్సహించడంలో సామాజిక స్పృహ కలిగిన సంఘంగా యుటిఎఫ్ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని యువత క్రీడల్లో రాణించి దేశ భవిష్యత్తుకు పాటుపడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు శివారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు అక్రమ భాష,కోశాధికారి చంద్రశేఖర్,రాష్ట్ర కార్యదర్శి సదాశివరెడ్డి, మాజీ గౌరవ అధ్యక్షులు రాధాకృష్ణ మరియు వెంకటరమణ,చంగల్ రాయులు, శెట్టి సుబ్రహ్మణ్యం, క్రిష్ణమూర్తి,పోతయ్య, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ జ్యోతి పాల్గొన్నారు.

టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర కందుకూరు రూరల్ : భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను కందుకూరు నియోజకవర్గ ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని, ప్రతి ఇంటిలో ఆనందం వెల్లి విరియాలని నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజలందరూ జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి అని, దేశ విదేశాల్లో ఎక్కడ ఉన్నా ఈ పండుగకు సొంత గ్రామాలకు వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి పండుగ నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గ్రామాల్లో తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా గత పది రోజుల నుంచి పండుగ వాతావరణం కనిపిస్తుందన్నారు. పండుగ వేళ ఉదయాన్నే హరిదాసుల కీర్తనలు, ఇళ్ళ ముంగిట గొబ్బెమ్మలు, రంగవల్లులు, గంగిరెద్దుల విన్యాసాలు అలరిస్తున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించేలా టిడిపి నాయకులు, కార్యకర్తల్లో సంక్రాంతి పండుగ నూతనోత్సాహం నింపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

జేసీయస్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదిన వేడుకలు...

విశాలాంధ్ర -మర్రిపాడు : మండల కేంద్రం లోని జేసీయస్ కార్యాలయంలో జేసీయస్ కన్వీనర్ సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలను మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టి ఎమ్మెల్యే కు జన్మదిన మరియు సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా జేసీయస్ కన్వీనర్ మోహన్ రెడ్డి, చిలకపాడు సర్పంచ్ రమాదేవి,మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి,మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషం గా ఉందన్నారు. ఎమ్మెల్యే గా మొదటి సారి గెలిచినా ఆయన లో మంచి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని గెలుపోయిందినప్పటినుండి చిన్నా, పెద్ద తారతమ్యం లేకుండా ఇచ్చిన సలహాలు, సూచనలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించెందుకు కృషి చేస్తున్నారని అన్నారు. మండలం లో నిర్వహించిన గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమం లో తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కార మార్గం చెపుతున్నారని.. ఎప్పటినుండో పేరుకు పోయిన రెవిన్యూ సమస్యలు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జిల్లా కలెక్టర్ తో కలిసి చర్చించడం జరిగిందన్నారు.వాటిల్లో ఇప్పటికే కొన్ని పరిష్కారం కాగా కొన్ని వెనుకబడ్డాయాని రాబోయే రోజుల్లో వాటిని పరిష్కరిస్తారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయదుందుబి మ్రోగించి అధికారం లోకి రావడం ఖాయం అని అలాగే ఆత్మకూరు ఎమ్మెల్యేగా విక్రం రెడ్డి మరోసారి అత్యధిక మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం100 అడుగుల ఎత్తులో ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి ఫోటో కలిగి ఉన్న ఎయిర్ బెలూన్ ను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గంగినేని రవీంద్రబాబు, కోనంకి శ్రీనివాసులు నాయుడు, గోపాల్ రెడ్డి, మౌలాలి, చంద్రా నారాయణస్వామి, రామకృష్ణారెడ్డి, వెంగల్ రెడ్డి, పలు గ్రామాల నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.

వి.పి.ఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మేయర్ దంపతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరులోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న వి.పి.ఆర్ ఇంటికి చేరుకున్న మేయర్ దంపతులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డినిసత్కరించారు. సంక్రాంతిశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మేయర్ స్రవంతి జయవర్ధన్ వి.పి.ఆర్‌తో ముచ్చటించారు.

విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి కాకాణి

విశాలాంధ్ర : తెలుగు జాతీయ దినపత్రిక క్యాలెండర్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి శనివారం రాత్రి ఆయనక్యాంప్ కార్యాలయంలో అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ గౌడ్ ,హర్షవర్ధన్ రెడ్డి, మహేంద్ర వర్మ, తదితరులు పాల్గొన్నారు.

రాకదలిరా బహిరంగ సభపై సోమిరెడ్డి సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రా.. కదలిరా బహిరంగ సభ పార్లమెంట్ వారీగా జరుగుతున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా జనవరి 19వ తేదీన ఉదయం వెంకటగిరి నియోజక వర్గం, సాయంత్రముకమలాపురంనియోజకవర్గంలోచంద్రబాబునాయుడు బహిరంగ సభలు జరుగును.ఈ బహిరంగ సభలును ఎలా విజయవంతం చేయాలో పార్లమెంట్ నియోజక వర్గాల ఇంచార్జీలు, నాయకులతో సమావేశమయ్యారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. పార్లమెంట్ నియోజకవర్గాల నాయకులలో కలిసి బహిరంగ సభ నిర్వహించు సభా స్థలాన్ని పరిశీలించారు.

మండల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు హైస్కూల్లో శనివారం బొమ్మిరెడ్డి పార్థురెడ్డి నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీలను ముఖ్య అతిథిగా మనుబోలు ఎస్సై అజయ్ కుమార్ చేతులమీదుగా ఘనంగా ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ప్రతి క్రీడాకారుడు గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. మండల వ్యాప్తంగా అందర్నీ ఒక వేదికపై తీసుకువచ్చిన బొమ్మిరెడ్డి పార్ధురెడ్డిని అభినందించారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో పోలీసు మీడియా ఆర్గనైజర్స్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయం వెల్లడించారు. స్నేహభావంతో ఈ పోటీలను కొనసాగించాలని సూచించారు. ఈ టోర్నమెంట్లో తొలి మ్యాచ్ మనుబోలు యూత్ మడమనూరు మధ్య జరిగింది ఈ కార్యక్రమంలో బాబు మోహన్ దాస్ కామెంటరీ అందర్నీ ఆకట్టుకుంది. బొమ్మిరెడ్డి చైతన్య శ్రీనివాసులు ఎంపైర్ గా రామయ్య వ్యవహరించారు.

అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపిన అఖిలపక్ష నేతలు

విశాలాంధ్ర - కావలి : పట్టణంలో నిరవధికంగా కొనసాగుతున్న అంగన్ వాడీల నిరసన కార్యక్రమానికి, అఖిలపక్ష పార్టీలు శనివారం సంఘీభావం తెలిపాయి. కావలి పట్టణ ట్రంకు రోడ్డులోని ఏరియా హాస్పిటల్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు అన్ని పార్టీల శ్రేణులు చేరుకొని, ర్యాలీగా అంగన్వాడీల సమస్యలు తీర్చాలని నినాదాలు చేస్తూ ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. అంగన్వాడీ మహిళల డిమాండ్లను పరిష్కరించాలంటూ అధికారులకు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదురుగా అంగన్వాడీ మహిళలు చేపట్టి ఉన్న నిరవధిక దీక్షా శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి కల్లబొల్లి మాటలు చెప్పి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని ఎద్దేవా చేశారు. సమాజ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నటువంటి అంగన్వాడీ మహిళలకు తగిన వేతనాలను అందించకుండా, సైకో జగన్ కక్ష సాధింపు చర్యలు తీసుకుంటున్నారని తెలియజేశారు. మరో మూడు నెలల్లో జగన్ ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు, ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు దమ్ము దర్గాబాబు, సిపిఐఎంఎల్ జిల్లా కార్యదర్శి కరవది బాస్కర్, సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, రైతు సంఘం నాయకులు తాళ్ళూరు మాల్యాద్రి, టిడిపి పట్టణ కార్యదర్శి జ్యోతి బాబురావు, గుత్తికొండ కిషోర్, జనసేన నాయకులు సాయి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు... మంత్రి కాకాణి



విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పర్వదినాన్ని రాష్ట్ర ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని, ప్రతి ఒక్కరికి ఈ సంక్రాంతి సకల శుభాలు అందించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకుని మంత్రి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి పుష్కలంగా పంటలు పండి అన్నదాతలు ఆనందంగా జీవించాలని, రాష్ట్రం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో బందు మిత్రులతో ఆనందంగా భోగి,మకర సంక్రాంతి,కనుమ పండుగలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డి మళ్లీ సీఎంగా పదవి బాధ్యతలు చేపట్టి సుపరిపాలన ఇలాగే కొనసాగాలని ఈ సంక్రాంతి సందర్భంగా కోరుకుంటున్నట్లు మంత్రి చెప్పారు.

జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు.. కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది ప్రజా ప్రతినిధుల సహకారంతో అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి పథంలో పయనించిందని, ఈ ఏడాది కూడా జిల్లా అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయం ,సహాయ సహకారాలతో జిల్లా సమగ్ర అభివృద్ధి జరగాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని, సిరి సంపదలు, భోగ భాగ్యాలతో పాడిపంటలతో అన్నదాతలు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

తన టికెట్ కేటాఇంపు పై వస్తున్న వార్తలు అవాస్తవం - ఎమ్మెల్యే మహీదర్ రెడ్డి



విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : గత రెండు రోజులుగా కందుకూరు పట్టణం లో తన టికెట్ కేటాయింపు విషయమై వస్తున్న అసత్య ప్రచారాలు పూర్తి గా మీడియా సృష్టేనని.. దీనిపై వైకాపా అధిష్టానం పూర్తిస్థాయిలో దృష్టి సారించిందని, ఈ అసత్య కథనాలపై తగు చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు శనివారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తన టికెట్ విషయమై మీడియా అసత్య ప్రచారాలు చేయడం సబబు కాదని, మీడియాలో వచ్చేటువంటి వివాదాంశాలను తాను పట్టించుకోనని ఎమ్మెల్యే తెలిపారు. ఈ రోజుల్లో మార్ఫింగ్ తో ఎన్నో అసత్య ప్రచారాలు వెలుగు చూస్తుంటాయని, అవన్నీ కూడా అందరికీ తెలిసిన విషయమే అన్నారు చంద్రబాబును తిడితే సీటు ఇస్తామని చెప్పడం వట్టిమాటేనని కొట్టిపారేశారు. 2014.లో ఇరు పార్టీలు తనను ఆహ్వానించాయని, అయితే కొన్ని సిద్ధాంతాలను పుణికి పుచ్చుకున్న తాను, వివేకాత్మకంగా వ్యవహరించడం జరిగిందన్నారు. మీడియా కోడి గ్రుడ్డు మీద వెంట్రుకలు పీకడం సబబు కాదని, ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఎవరికి టికెట్ ఇచ్చేది, పూర్తిగా అధినాయకుడైన సీఎం జగన్మోహన్ రెడ్డి ఇష్టమేనన్నారు ముఖ్యంగా కందుకూరు టికెట్ బీసీలకు ఇస్తే దాన్ని తాను స్వాగతిస్తానని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి చెప్పారు. తనకు సానుకూల దృక్పథంతో, క్రియాత్మకంగా పనిచేసుకుంటూ పోవడమే తెలిసిన విద్య అని ఆయన ఈ సందర్భంగా వివరించారు. నియోజకవర్గం లో పలు రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోగా, కొన్ని టెండర్ దశపూర్తి చేసుకున్నాయన్నారు. కందుకూరు పట్టణానికి ?.10. కోట్లు నిధులు కూడా విడుదలైనట్లు ఎమ్మెల్యే చెప్పారు.. దేశంలోనే అద్భుతమైన సంక్షేమ పాలనందిస్తున్న జగన్మోహన్ రెడ్డి గారిని 2024.లో ముఖ్యమంత్రిగా చేయవలసిన బాధ్యత ప్రజలందరికి ఉన్నదన్నారు 80 శాతం ప్రజలు జగన్మోహన్ రెడ్డి గారి పాలనలో సుభిక్షంగా సంక్షేమ ఫలాలను అందుకుంటున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి చెప్పారు.కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఈ పండుగ వేళల్లో తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యములతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

నిరుద్యోగ యువత ఉపాధికి ఎన్ని కోట్లైనా ఖర్చు చేస్తా

బిట్రగుంట రైల్వే కి పూర్వవైభవం తెచ్చేందుకు అడుగులు పసుపులేటి

విశాలాంధ్ర-బిట్రగుంట: కావలి నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎన్ని కోట్లు అయినా ఖర్చు చేస్తానని ముఖ్యంగా లిటిల్ ఇంగ్లాండ్ గా పేరుగాంచిన బిట్రగుంట రైల్వే ని అభివృద్ధి చేసి పూర్వ వైభవం తెచ్చేందుకు 250 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశామని త్రిపుర కన్స్ట్రక్షన్ అధినేత పసుపులేటి సుధాకర్ శనివారం బిట్రగుంటలో అన్నాడు. స్థానిక రైల్వే మిక్సిడ్ హై స్కూల్ క్రీడా మైదానంలో ఈనెల 13 14 15 తేదీలలో నిర్వహించే సౌత్ ఇండియా ఫుట్బాల్ టోర్నమెంట్స్‌ను ఆయన సతీమణి పసుపులేటి సుగుణమ్మతో కలిసి ప్రారంభించాడు. క్రీడలలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిగా లక్ష రూపాయలు రెండవ బహుమతిగా 50వేల రూపాయలు పసుపులేటి సుధాకర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఇవ్వనున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1000 ఎకరాలకు పైగా రైల్వే భూములు కలిగిన బిట్రగుంటలో అల్యూమినియం గూడ్స్ బోగీల తయారీ సోలార్ పవర్ ప్లేట్స్ తయారీ వందే భారత్ కోచ్ ఫ్యాక్టరీలకు సంబంధించి ఏదో ఒక యూనిట్ ప్రారంభించేందుకు చెన్నైకి చెందిన ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ రైల్వే అధికారులతో అంచనాలు తయారు చేయించామని అవసరమైతే 500 కోట్లయినా ఈ ప్రాంత యువత ఉపాధికి ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు ఈ యూనిట్ బిట్రగుంటలో ప్రారంభిస్తే ప్రత్యక్షంగా ఐదువేల మందికి పరోక్షంగా 15000 మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అన్నారు రైల్వే అభివృద్ధికి కృషి చేస్తున్న సుధాకర్ను బిట్రగుంట రైల్వే అధికారులు పలువురు శాలువాలతో ఘనంగా సన్మానించారు పై కార్యక్రమంలో చెన్నై ఐసిఎఫ్ అధికారి యు శ్రీనివాసులు ఐ సి ఎఫ్ రైల్వే ప్రాజెక్టు సర్వే ఇంజనీర్ కె వి రమేష్ పసుపులేటి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులుపసుపులేటివెంకటేశ్వర్లు విజయకుమార్ రాజన్న జీవన్ పరిమి వీరభద్రరావ్ పందిప్రసాద్ గుంజీ శ్రీనివాసులు గుత్తిసుధాకర్ పీ ట్ల ప్రత్యుష్ ఆంథోని తదితరులు పాల్గొన్నారు.

కలిచేడులో రంగ వల్లుల పోటీలను నిర్వహించిన జనసేన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మహిళల్లో ముగ్గుల లో వున్న పట్టును ఆసక్తిని వెలికితీస్తు రానున్న మహిళా తరానికి రంగ వల్లులు పై దృష్టి పెట్టాలని ఉద్దేశ్యం తో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంక్రాంతి నీ పండుగగా అన్ని ప్రాంతాల్లో నిర్వహించాలని పిలుపునివ్వడం తో మన ఊరు మన ఆట గా సంక్రాంతి వేడుకలు నిర్వహిస్తున్నామని వెంకటగిరి సమన్వయ కర్త గూడూరు వెంకటేశ్వర్లు అన్నారు.సైదాపురం మండలం లో వెంకటగిరినియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్ అధ్వర్యంలో కలిచేడు లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి విజేత గా పల్లారపు అనూష కు 3016 రూపాయలు,ద్వితీయ విజేత శింగం శెట్టి కామాక్షి కి 2016 రూపాయలు,తృతీయ విజేత ఓరుపల్లి సుజాత కు 1016 రూపాయలు నగదు ను అందజేశారు.ముగ్గులు వేసిన అందరికీ బాక్స్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జనసేన నాలుగు జిల్లాల రీజియన్ కో ఆర్డినేటర్ కోలా విజయలక్ష్మి,జన సేన సీనియర్ నాయకులు మల్లేశ్వర రావు,చక్కా మనోహర్,ఎన్ ఆర్ ఐ కిరణ్,మండలం జనసేన అధ్యక్షులు దేవర పవన్ కళ్యాణ్, జనసేన నాయకులు ,జన సైనికులు వీర మహిళ లు పాల్గొన్నారు.